నవభూమి
నల్లగొండ
అనుబంధం
21 అక్టోబర్,2024 సోమవారం పేజీలు:5
www.epaper.navabhoomi.in




## ఆరు తరాలు.. 141 కుటుంబాల ఆత్మీయ సమ్మేళనం

**మఠంపల్లి-నవభూమి:** బంధాలను చరవాణులకే పరిమితం చేసి బంధువులు సైతం ఒకరినొకరు పరిచయం చేసుకునే దుస్థితికి దిగజారిన ప్రస్తుత రోజుల్లో ఆరు తరాలకు చెందిన 141 కుటుంబాలు ఒకే వేదికపై కలుసుకొని ఆనందాన్ని పంచుకున్నారు. విదేశాలతో పాటు వివిధ రాష్ట్రాలలోని బంధు గణమంతా కదిలివచ్చి అస్మదీయుల అభిమానానికి పాత్రులయ్యారు. 300లకు పైగా ఈ సమ్మేళనానికి హాజరై తమ అపూర్వ కలయికకు మూలమైన వంశాధిపతి దంపతులకు నివాళి అర్పించి అనంతరం జరిగిన ఆత్మీయ వేడుకలో పాలు పంచుకున్నారు. నాలుగు దశాబ్దాల కిందట దివంగతులైన నేరేడుచర్లకు చెందిన రాచకొండ వీరయ్య, లక్ష్మమ్మ దంపతుల జ్ఞాపకార్థం మట్టపల్లి క్షేత్రంలోని ఆర్యవైశ్య నిత్యాన్నదాన సత్రంలో ఆదివారం వారి వంశవృక్షం ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించారు.




# జెపి ఉచిత వైద్యశిబిరంలో 250 మందులందించిన ఎఇ



**మిర్యాలగూడ నవభూమి, అక్టోబర్ 20** :మూర్చ, పక్షవాతం, మధుమేహం, బిపి రోగులకు జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో ఆదివారం జీవనజ్యోతి స్కూల్ లో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరంలో ఇటీవల నీటిపారుదల శాఖలో అసిస్టెంట్ ఇంజనీర్ పోస్టు సాధించిన సాలేంక అనుపమ శ్రీశైలం 4 నెలలకు సరిపడ మందులను రోగులకు అందజేశారు. సుమారు 250 మంది రోగులను ప్రముఖ వైద్యులు గోపాలం శివన్నారాయణ పరీక్షించి సలహాలు సూచనలతో మందులను అందించారు. నిర్వాహకులు పి. రమణరెడ్డి, కోల శ్రీనివాస్ లు మాట్లాడుతూ పేదల కోసం వైద్య శిబిరం నిర్వహిస్తున్నామని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో జన విజ్ఞానవేదిక జిల్లా అధ్యక్షుడు సుదర్శన్ రెడ్డి, బక్కా శ్రీనివాసాచారి, మోర్తల శ్రీనివాస్ రెడ్డి, సత్యనారాయణరావు, నసీమా, మహిత, కోటానాయక్, హరి, ప్రకృతి, శ్యాంకుమార్, రామచంద్రయ్య, ఉస్మాన్ అలీలు పాల్గొన్నారు.

# ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

## చెరిగిపోని చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్న పూర్వ విద్యార్థులు



**గరిడేపల్లి-నవభూమి :** బాల్యంలో గడిపిన మధుర క్షణాలను గుర్తు చేసుకున్న పూర్వ విద్యార్థులు గరిడేపల్లి మండల కేంద్రంలో జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల 1993 - 1994 బ్యాచ్ కి చెందిన పదోతరగతి విద్యార్థులు పదోతరగతి పూర్తి అయి 30 సంవత్సరాల తర్వాత ఆదివారం పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. 30 ఏళ్ల తర్వాత పిల్లలు మళ్లీ బడికి వచ్చినట్టు తమ బాల్యాన్ని తలుచుకున్నారు. చెదిరిపోని చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. పూర్వ విద్యార్థులు ఒకరినొకరు పరిచయం చేసుకొని తమ కష్ట సుఖాలను ఒకరునొకరు పాలుపంచుకున్నారు. పూర్వ విద్యార్థులు తమకు పాఠాలను, మరియు జీవిత సత్యాలను, బోధించిన ఆనాటి పూర్వ ఉపాధ్యాయులతో తమ అనుభవాలను పంచుకున్నారు. అందరూ కలిసి మెలిసి తమకు చదువు నేర్పిన గురువులను సన్మానించి ఆశీర్వాదం తీసుకున్నారు. అందరూ గ్రూపు ఫోటోలు దిగారు తమతో పాటు చదివి భౌతికంగా తమ మధ్యలో లేని చనిపోయిన వారిని స్మరించుకొని నివాళులర్పించారు. అందరూ పది కాలాలు పిల్లాపాపలతో ఆయురారోగ్యాలతో అష్ట ఐశ్వర్యాలతో ఉండాలని ఉపాధ్యాయులు దీవించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ పానుగోత్ చత్రు నాయక్, పూర్వ ఉపాధ్యాయులు పిన్నపురెడ్డి చంద్రారెడ్డి, నలబోలు వెంకటరెడ్డి, సకినాల వెంకయ్య, అలుగుబెల్లి కృష్ణారెడ్డి, కొండ బిక్షపతి, కంచనపల్లి నాగేశ్వరరావు చారి, రంగారెడ్డి, అమృతా రెడ్డి, వెంకట్ లక్ష్మి, మాజీ విద్యా కమిటీ చైర్మన్ పోలిశెట్టి అంజయ్య, పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మోసం కాంగ్రెస్ నైజం

**సూర్యాపేట-నవభూమి :** మోసం అన్నది కాంగ్రెస్ పార్టీ నైజమని, అది ఆ పార్టీకి వెన్నతో పెట్టిన విద్య అని మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి విమర్శించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందే ఆరు గ్యారెంటీలు, 420 హామీల వంటి మాయలు, మోసాలతోనని తెలిపారు. ఎన్నికల ముందు ఇచ్చిన ఆ హామీలు అమలు అయ్యేంత వరకు ప్రజల పక్షాన నిలబడి పోరాడడం మన బాధ్యత అని బీఆర్ఎస్ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. ఏర్పాటుచేశారు.

## యువత మత్తుకు బానిసలై

# జీవితాలు నాశనం చేసుకోవద్దు

◆ డీఎస్పీ రాజశేఖర్ రాజు



**మిర్యాలగూడ నవభూమి, అక్టోబర్ 20** :యువత మత్తుకు బానిసలై తమ జీవితాలను నాశనం చేసుకోవద్దని, మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని మిర్యాలగూడ డీఎస్పీ కె.రాజశేఖర్ రాజు అన్నారు. ఆదివారం జనయేత్రీ ఫౌండేషన్, మిర్యాలగూడ షి టీమ్ ఆధ్వర్యంలో మిర్యాలగూడ పట్టణంలోని కైరేలి పాఠశాలలో విద్యార్థులకు ఏర్పాటుచేసిన డ్రగ్స్, ఆన్లైన్ బెట్టింగ్ అవగాహన సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా మాట్లాడుతూ ముఖ్యంగా యువకులు తమ జీవితాలు బాగుపడాలన్నా నాశనం కావాలన్నా 9,10 తరగతులు ఒక మలుపు అన్నారు. విద్యార్థులు, యువత బుద్ధిగా చదువుకొని చెడు అలవాట్లకు దూరంగా ఉంటే వారి జీవితం బాగుపడుతుందన్నారు. ప్రభుత్వం మాదకద్రవ్యాల అక్రమ రవాణా, దుర్వినియోగంపై చేస్తున్న పోరాటంలో అందరూ భాగస్వాములు కావాలన్నారు. మత్తుతో జీవితాలు చిత్తు చేసుకోవద్దని, మాదక ద్రవ్యాల నిర్మూలన మనందరి బాధ్యత అన్నారు. యువత డ్రగ్స్, మాదక ద్రవ్యాలకు అలవాటు పడడం వల్ల దైనందిన విషయాలపై దృష్టి పెట్టకుండా క్రమేపీ ఆరోగ్యం క్షీణించడంతో పాటు అది ఒక వ్యసనంగా మారి, నేర ప్రవృత్తి వైపు దారితీస్తుందన్న విషయం ప్రతీ ఒక్కరు గమనించాలన్నారు. యువత చెడు వ్యసనాలకు అలవాటు పడి తమ జీవితాలను నాశనం చేసుకోవద్దన్నారు. విద్యార్థులు తమ హక్కులు, బాధ్యతలు తెలుసుకోవాలని, ఇప్పటి నుంచే తమ భవిష్యత్తుకు మంచి పునాదులు వేసుకోవాలని సూచించారు. బాగా చదువుకొని తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలన్నారు. అనుకున్న లక్ష్యాన్ని చేరుకునేందుకు కష్టపడి చదవాలని, చెడు మార్గంలో వెళ్లొద్దని సూచించారు. డ్రగ్స్ అమ్మకం, కొనుగోలు చేసే ఎలాంటి వ్యక్తుల సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు లేదా ట్రోల్ ఫ్రీ నెంబర్ కు సమాచారం ఇవ్వాలన్నారు. ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ మునీర్ అహ్మద్ షరీఫ్ మాట్లాడుతూ విద్యార్థులు, యువత తన జీవితాన్ని నాశనం చేసుకోకుండా చెడు వ్యసనాలకు అలవాటు పడకుండా ఫౌండేషన్ ఆధ్వర్యంలో మరిన్ని అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. విద్యార్థులు వ్యసనాలకు అలవాటు పడితే జీవితం నాశనమవ్వడమే కాకుండా వారి కుటుంబాలు తీవ్ర నష్టపోతాయని పేర్కొన్నారు. విద్యార్థులు మంచి పయనంలో నడవాలని సూచించారు. సదస్సులో షీ టీం ఎస్ఐ నరేష్, ఏఎస్ఐ బిక్షం, రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతలు కొర్ర కృష్ణకాంత్ నాయక్, వద్య వెంకట్రామ్, ఫౌండేషన్ నల్గొండ జిల్లా అధ్యక్షులు పల్లె కిషోర్ కుమార్, ప్రధాన కార్యదర్శి, తాజ్ బాబా, ఫౌండేషన్ రాష్ట్ర స్టీరింగ్ కమిటీ సభ్యులు జాజుల కృష్ణ, ఫౌండేషన్ జిల్లా గౌరవ అధ్యక్షులు, కైరేలి పాఠశాల కరస్పాండెంట్ షేక్ అహ్మద్, డాక్టర్ బాలాజీ, అడ్వకేట్లు జాకీర్, శ్రీధర్ గౌడ్, జన విజ్ఞాన వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు కొండల్ రెడ్డి, వరంగల్ జిల్లా జనయేత్రి ఫౌండేషన్ అధ్యక్షులు రహీం ఖాన్, ఆరీఫుద్దీన్, యాదగిరి, షాహిద్, రఫీ, చరణ్, రాఘవ, అలీముద్దీన్, అమీర్ అలీ, రషీద్, సోహేల్ , హేమ్లు, అభినందన, సందీప్, షేర్ హౌస్, లింగరాజు, విజయ్, సైదులు, ద్రోణాచారి, లక్ష్మణ్, మస్తాన్, అంజి పాల్గొన్నారు.

## అభివృద్ధి ప్రధాత పేరూరి సత్యనారాయణ మరణం

# గ్రామానికి తీరని లోటు



**గరిడేపల్లి-నవభూమి, :** మండలం గానుగబండ గ్రామ అభివృద్ధికి దాత గా అనేక రకాలుగా సహాయం చేసిన పేరూరి సత్యనారాయణ మరణం గ్రామానికి తీరని లోటు అని సిపిఐ మండల కార్యదర్శి పోకల వెంకటేశ్వర్లు అన్నారు. ఈ రోజు మరణించిన పేరూరి సత్యనారాయణ భౌతిక కాయానికి గ్రామ ప్రజలు కన్నీటి తో ఘనంగా నివాళులు అర్పించినారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుత ,గ్రామం లో జరిగిన ప్రతి అభివృద్ధి లో ఆయన పాత్ర వున్నదని, గ్రామం లో మంచినీటి ట్యాంక్ నిర్మాణం కొరకు స్థలం ఇచ్చినాడని, హాస్పటల్ నిర్మాణం కొరకు స్థలం, హరిజన వాడలో బడి నిర్మాణం కొరకు స్థలం ఇచ్చినాడని, స్కూల్స్ లో జాతీయ నాయకులు మహాత్మాగాంధీ, నెహ్రూ విగ్రహాలు వేయించినాడని, గ్రామం లో బొడ్రాయి, ధ్వజ స్తంభంలను 20 లక్షల రూపాయలు తన స్వంతం గా ఖర్చు పెట్టి వేయించినాడని, గ్రామ రామాలయం లో దూప దీప నైవేద్యం ల కొరకు రెండు ఎకరాల భూమిని దాతగా ఇచ్చినాడని, గ్రామం లో జరిగిన ప్రతి అభివృద్ధి కి తన వంతుగా ప్రతి దానికి సహాయం చేసి దాత గా పేరు ఘడించినా ఆయన మరణాన్ని గ్రామ ప్రజలు జీర్ణించుకోలేక పోవుచున్నారని ఆయన అన్నారు. ఆయన తెలంగాణ సాయుధ పోరాట యోధులు, సీనియర్ కమ్యూనిస్ట్ పార్టీ నాయకులు పాల్వాయి రామ కోటేశ్వరరావు శిష్యుడు గా నాటి నుండి నేటి వరకు 50 సంవత్సరాలు గా సిపిఐ పార్టీ సభ్యులు గా కొనసాగుచు పార్టీ కి సేవ చేసినాడని, వారి సేవలను గుర్తు చేసుకుంటూ, సిపిఐ గ్రామ మండల కమిటీలు విప్లవ జోహార్లు అర్పించారు. గ్రామ ప్రజలు పనులన్నీటిని బంద్ పెట్టుకొని అంత్యక్రియలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం లో కడియాల అప్పయ్య, గోధుమల మల్లచారీ, ఈద సైదులు, పంగ గోవిందు, గుర్రం జయమ్మ, చింతకాయల శ్రీను, కీసర చిన్న వెంకయ్య, నందిపాటి సైదులు టీచర్, జొన్నలగడ్డ తిరపయ్య, వారి కుటుంబ సభ్యులు, బంధు మిత్రులు, గ్రామ ప్రజలందరూ పాల్గొన్నారు.

## మహిళా సంఘం ఐద్వారాష్ట్ర నాలుగో మహాసభ జయప్రదం చేయాలి





**గరిడేపల్లి–నవభూమి :** గరిడేపల్లి మండలం కీతవారిగూడెం పరిధిలో ఈనెల 21 22 23 తేదీలలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో జరిగే అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఐద్వా రాష్ట్ర నాలుగో మహాసభలను జయప్రదం చేయాలని ఐద్వా జిల్లా కమిటీ సభ్యురాలు సుందరి రమాదేవి పిలుపునిచ్చారు ఆదివారం గరిడేపల్లి మండలం కీతవారిగూడెం సీపీఎం కార్యాలయం ముందు రాష్ట్ర మహాసభలకు సంబంధించిన పోస్టర్స్ ను ఆవిష్కరించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా కమిటీ సభ్యురాలు సుందరి రమాదేవి గారు జండా ఆవిష్కరణ చేయడం జరిగినది ఈ కార్యక్రమానికి మహిళా సంఘం సభ్యురాలు భూతం సరిత పాలెల్లి వీరమ్మ జుట్టు కొండ కళమ్మ బొల్లేపల్లి రాములమ్మ ఆవుల సైదమ్మ ఆవుల సరోజన ఆవుల ఎంకమ్మ వట్టియాల ఉమా ఎల్లాల పిచ్చమ్మ జుట్టు కొండా సీతమ్మ బాదే ధనమ్మ తదితరులు పాల్గొన్నారు

## సొసైటీ భూమి, డబ్బులు స్వాహా చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

### హమాలి కోఆపరేటివ్ సొసైటీ డిమాండ్

**మిర్యాలగూడ నవభూమి, అక్టోబర్ 20 :** ఎఫ్సిఐ కో–ఆపరేటివ్ సొసైటీలో హమాలి కార్మికుల సుమారు 3 కోట్ల రూపాయలను, 17 ఎకరాల భూమిని కాజేసిన వారిపై చర్యలు తీసుకోవాలని శివ వెంకట సాయి గోదాం, ఎఫ్సిఐ గోదాం లేబర్ వర్కర్స్ యూనియన్ (ఐఎన్టీయుసి) కార్యనిర్వాహక అధ్యక్షులు ధనావత్ చిన్న పాండు, ప్రధాన కార్యదర్శి డి.పాంచాలినాయక్ డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక అమరవీరుల స్థూపం వద్ద వారు విలేఖరులతో మాట్లాడుతూ కో–ఆపరేటివ్ సొసైటీ అధికారులతో యూనియన్ నాయకులు మాలవత్ లాలు, బిక్షానాయిక్ లు సొసైటీ అధికారులతో కుమ్మక్కై ఫోర్జరీ సంతకాలతో మూడు కోట్ల రూపాయలు 17 ఎకరాల భూమిని సభ్యులకు తెలియకుండా అమ్మే ఆరోపించారు. వారిపై చట్ట రీత్యా చర్య తీసుకొని హమాలీ కార్మికులకు న్యాయం చేయాలని కోరారు. ఈ విషయంపై గతంలో అనేకసార్లు జిల్లా కలెక్టర్కు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశామని తెలిపారు. నష్టపోయిన బాధితులను ఆదుకోవాలని కోరారు. ఇప్పటికైనా స్పందించి సమగ్ర విచారణ జరిపి కాజేసిన భూమి, డబ్బులను రికవరీ చేసి కార్మికులకు అందించి న్యాయం చేయాలన్నారు. కార్యక్రమంలో యూనియన్ ఉపాధ్యక్షుడు డి.బాలునాయక్, సభ్యులు పాండు, సేవా, చంద్రయ్య, జాను, బబ్లు, మహేశ్వరావు, వెంకటేశ్వర్లు, హేమ పాల్గొన్నారు.



### కాంగ్రెస్ రైతు భరోసా ఎగవేతపై బీఆర్ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో

# ధర్నా,నిరసన కార్యక్రమం













**గరిడేపల్లి–నవభూమి :** రైతు వ్యతిరేక విధానాలను ఎండగడుతూ గరిడేపల్లి ప్రధాన కూడలిలో ధర్నా కాంగ్రెస్ రైతు భరోసా ఎగవేతపై బీఆర్ఎస్ నిరసన...రైతులకు ఇవ్వాల్సిన వర్షాకాల రైతు భరోసా ఎగ్గొట్టిన కాంగ్రెస్ ప్రభుత్వ తీరుకి నిరసనగా నేడు గరిడేపల్లి మండల కేంద్రం లో నిరసన కార్యక్రమం చేపట్టిన బీఆర్ఎస్.బీఅర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గారి పిలుపు మేరకు, మాజీ మంత్రి వర్యులు శ్రీ.జగదీష్ రెడ్డి గారు, జిల్లా అధ్యక్షులు గౌరవ మాజీ ఎంపీ శ్రీ బడుగుల లింగయ్య యాదవ్ గారు మరియు %దీ=ూ% రాష్ట్ర నాయకులు, హుజూర్ నగర్ నియోజకవర్గ సమన్వయ కర్త శ్రీ ఒంటెద్దు నరసింహా రెడ్డి గార్ల ఆదేశాల మేరకు ఈరోజు గుగులోతు కృష్ణ నాయక్,బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు ఆధ్వర్యంలో ప్రభుత్వ తీరుకి నిరసనగా దిష్టి బొమ్మ దగ్ధం చేసి నిరసన తెలుపడం జరిగింది.రైతులకు ఇవ్వాల్సిన వర్షాకాల రైతు భరోసా ఎకరానికి రూ:15వేల రూపాయిలు రైతు భరోసా ఇస్తామని చెప్పి రైతులను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వ తీరును ఖండిస్తూ గుగులోతు కృష్ణ నాయక్,బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఆరు గ్యారెంటీలు హామీ ఇచ్చి ఏ ఒక్కటీ సరిగ్గా నెరవేర్చకుండా రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలు ఇబ్బందికి గురిచేస్తుందని, రైతే రాజు అనీ ఇప్పుడు నిదానాన్ని మరిచి కాంగ్రెస్ పార్టీ ఆ రైతుకు ఇవ్వవలసిన వర్షాకాల రైతు భరోసా 15వేల రూపాయలు ఎగ్గొట్టి రైతులను మోసం చేశారు అన్నారు,పెన్షన్లో నెలకు 4వేల రూపాయిలు , వికలాంగులకు 6వేల రూపాయిలు, కల్యాణ లక్ష్మి,లక్ష రూపాయల తులం బంగారం,నిరుద్యోగ భృతి, రైతులు పండించిన పంటలకు క్వింటాకు 500 రూపాయల బోనస్ ఇస్తానని చెప్పి ఇవ్వలేదని అన్నారు.మాయమాటలతో అబద్ధాలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను ప్రజలకు ఇవ్వకుండా పోలీసు లను అడ్డం పెట్టుకుని రాజకీయాలు చేస్తున్నారు. శాంతి యుతంగా నిరసన కార్యక్రమం చేస్తూ, కావాలని చెదర గొట్టి, వికృత చేష్టలకు పాల్పడుతున్నారు. దిష్టి బొమ్మ దగ్ధం చేస్తుంటే, పోలీసు లను అడ్డం పెట్టుకుని గరిడేపల్లి మండల రైతులను అక్రమంగా అరెస్టులు చేస్తూ బెదిరింపు రాజకీయాలు చేస్తున్నారు.ఈ కార్యక్రమంలో..లి %ఖుఎం% ఛైర్మన్ వీరంరెడ్డి శంబిరెడ్డి, మాజి వైస్ ఎంపీపీ గుత్తికొండ ప్రమీల వెంకటరమణారెడ్డి ,మాజి సర్పంచు కీత జ్యోతి రామారావు , మాజీ సర్పంచులు కర్నాటి నాగిరెడ్డి, మీసాల వెంకన్న,అధికార ప్రతినిధి రామ్ సైదులు, మాజీ ఎంపీటీసీ లు శోభన్ బాబు, ఇస్సాకు, కడియం వెంకట్ రెడ్డి, మాజి మార్కెట్ డైరెక్టర్ పిడమర్తి అంజి,మండల నాయకులు మామిడి వెంకటేశ్వర్లు, బానోతు వెంకటేశ్వర్లు, బెక్కం విజయ్, ప్రధాని సైదులు, రాజమౌళి, ముంగి అచ్చయ్య , రేవురి వీరస్వామి, యూత్ అధ్యక్షుడు నాగేశ్వర్ రావు, సోషల్ మీడియా ప్రధాన కార్యదర్శి నరేష్, ఉమ్మడి కృష్ణారెడ్డి, డి. నారాయణ, %ంఎ% గులాం, సతీష్ , కుమార్, బాలాజీ, అంజయ్య మరియు మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, పార్టీ ప్రతి నిధులు, పార్టీ శ్రేణులు, మహిళలు, యువకులు సోషల్ మీడియా వారియర్స్ తదితరులు పాల్గొన్నారు.

## నవంబర్ 3న బీసీ చైతన్య సదస్సును విజయవంతం చేయాలి

**మిర్యాలగూడ నవ భూమి, అక్టోబర్ 20 :** వచ్చే నెల 3న మిర్యాలగూడలో జరుగనున్న బీసీ చైతన్య సదస్సును విజయవంతం చేయాలని బీసీ జెఏసి కోరింది. ఆదివారం మిర్యాలగూడ బీసీ భవన్ లో జెఏసి నాయకులు కోల సైదులు ముదిరాజ్ అధ్యక్షతన బీసీ నాయకులతో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జెఏసి నాయకులు కోల సైదులు, మారం శ్రీనివాస్, దాసరాజు జయరాజు, తమ్మడబోయిన అర్జున్, రాపోలు పరమేశ్, చిరుమరి కృష్ణయ్య, నాగార్జునచారి, బంటు సైదులు, పొదిల శ్రీనివాస్, తిరుమలగిరి అశోక్, లు మాట్లాడుతూ జనాభా దామాషా ప్రకారం అన్ని రంగాల్లో బీసీ వాటా బీసీలకు దక్కాలని, బీసీలకు రాజ్యాధికారం దక్కాలని, చట్ట సభల్లో బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ లతో బీసీ మేధావులతో సమావేశం నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. సమావేశానికి శాసన మండలి సభ్యులు తీన్మార్ మల్లన్న, ఆర్.కృష్ణయ్య, నేతి విద్యాసాగర్, జాజుల శ్రీనివాస్ గౌడ్, రిటైర్డ్ ఐఏఎస్ చిరంజీవులు మేకపోతుల నరేందర్ గౌడ్ హాజరు కానున్నారని తెలిపారు. కార్యక్రమంతో భవిష్యత్ కార్యాచరణ రూపొందించనున్నామని తెలిపారు. ప్రభుత్వాలు ఎన్ని మారిన బీసీ సరైన న్యాయం జరుగట్లేదన్నారు. బీసీ లను అన్ని పార్టీలు ఓట్లేసే వారిగానే చూస్తున్నాయన్నారు. బీసీలకు రాజ్యాధికారం బీసీలంత ఏకమై పోరాటం



కొనసాగిస్తామన్నారు. వచ్చే నెల 3న జరిగే సమావేశానికి మిర్యాలగూడ నియోజకవర్గం నుండి అన్ని బీసీ సంఘాలు, కుల సంఘాల నాయకులు ప్రజా సంఘాల నాయకులు, ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగులు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో పుప్పాల సత్యం, బంటు కవిత, సత్యనారాయణ, నల్లగంతులు నాగభూషణం, పొదిల సైదులు, మహేష్ గౌడ్, చేగొండి మురళి యాదవ్, జూలకంటి సత్యం, నేతి సత్యనారాయణ, పున్న రాములు, ఈశ్వరచారి, చిలకల మురళి, చల్ల సోమలింగం, సైదులు,ఓ రాములు, సరిత, సైదమ్మ, దుర్గమ్మ, చిమట ఎర్రయ్య, రజక వెంకటేశ్వర్లు పాల్గొన్నారు..

# ఆదివారం కూడా బోధన చేస్తున్న నారాయణ విద్యాసంస్థలను సిజ్ చేయాలి

**ఎస్ఎఫ్ఐ డివిజన్ అధ్యక్షుడు జగన్నాయక్**




**మిర్యాలగూడ అక్టోబర్ 20 :** ఎస్ఎఫ్ఐ మిర్యాలగూడ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం బడులు నడుపుతున్న నారాయణ విద్యాసంస్థలను సిజ్ చేయాలని ఎస్ఎఫ్ఐ డివిజన్ అధ్యక్షుడు మూడవత్ జగన్ నాయక్ అన్నారు. పట్టణంలోని ప్రయివేటు విద్యా సంస్థల ఆగడాలు రోజు రోజుకు పెరిగి పోతున్నాయన్నారు. ప్రయివేటు విద్యా సంస్థలు కార్పొరేట్ విద్యా సంస్థలు బట్టి చదువుల కోసం ఫీజుల కోసం విద్యార్థుల కనీస మానసికత దెబ్బతీసేందుకు కృషి చేస్తున్నారని అన్నారు. నల్లగొండ జిల్లా వ్యాప్తంగా నారాయణ విద్యాసంస్థలు ఆదివారం పూట స్కూలు పెట్టి విద్యార్థులను మానసికంగా ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే నల్గొండ జిల్లా విద్యాశాఖ అధికారి స్పందించి నారాయణ విద్యాసంస్థల గుర్తింపును రద్దు చేయాలని నారాయణ విద్యాసంస్థలను సీజ్ చేయాలని చెప్పేసి డిమాండ్ చేశారు. ఆదివారం కూడా పాఠశాల నిర్వహించడంతో విద్యార్థులలో ఒత్తిడి పెరిగి ప్రశాంతతను కోల్పోయే ప్రమాదం ఉందని విద్యార్థులు శారీరకంగా మానసికంగా ఇబ్బందులు పడుతున్నారని తక్షణమే ఇలాంటి విద్యా సంస్థలపై యజమాన్యాలపై క్రిమినల్ కేసులో నమోదు చేసి విద్యార్థులకు ఒత్తిడి లేకుండా చేయాలని డిమాండ్ చేశారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతమైతే ఎస్ఎఫ్ఐ విద్యాసంస్థల ముందు ప్రత్యక్షంగా పూనుకుంటుందని హెచ్చరించారు. పట్టణంలో నారాయణ, చైతన్య, కార్పొరేట్ విద్యాసంస్థలు, కొన్ని ప్రైవేట్ విద్యా సంస్థలు ఇలాంటి విద్యా వ్యతిరేక విధానాలకు అవలంబిస్తూ విద్యాశాఖ నిబంధనలను తుంగతుర్తి ధనార్జనే ధ్యేయంగా నడుపుతున్న నారాయణ చైతన్య విద్యాసంస్థలను సిజ్ చేయాలని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మిర్యాలగూడ పట్టణ కార్యదర్శి సుమాన్ నాగేష్ ప్రేమ్ కిరణ్ తరుణ్ వెంకన్న కార్తీక్ ప్రసాద్ ఉదయ్ పాల్గొన్నారు.

# టిఎమ్ఆర్పిఎస్ ఆత్మకూరు( ఎస్) మండల అధ్యక్షునిగా కొండ రవి మాదిగ నియామకం

**పెన్‌పహాడ్, అక్టోబర్ 20 ( నవభూమి ) :** టిఎంఆర్పిఎస్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు ఇటుక రాజు మాదిగ గారి ఆదేశాల మేరకు టిఎమ్ఆర్పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు సిరసన్నోళ్ల బాలరాజ్ మాదిగ గారి నాయకత్వంలో జిల్లా మండల కమిటీలను వేయడం జరిగింది ఇందులో భాగంగా ఆత్మకూర్ ఎస్ మండల కేంద్రంలో టిఎంఆర్పిఎస్ మండల అధ్యక్షునిగా కొండ రవి మాదిగను ఏకగ్రీవంగా నియమించి నియామక పత్రం అందజేయడం జరిగింది సూర్యాపేట టిఎమ్ఆర్పిఎస్ జిల్లా అధ్యక్షులు కత్తి ఉపేందర్ మాదిగ చేతుల మీదుగా నియామక పత్రం అందజేయడం జరిగింది అదేవిధంగా టిఎంఆర్పిఎస్ మండల ఉపాధ్యక్షుడిగా ఎడవల్లి నాగేందర్ మాదిగ ప్రధాన కార్యదర్శిగా సూరారపు వెంకన్న మాదిగ సహాయ కార్యదర్శి నవీల రమేష్ మాదిగ కోశాధికారిగా తలకొప్పుల ఎల్లయ్య మాదిగను నియమించడం జరిగింది ఈ కార్యక్రమానికి టి ఎం ఆర్ పి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాష్పంగు సత్యం మాదిగ జిల్లా ఉపాధ్యక్షులు పాతకోట్ల రమేష్ మాదిగ ములకలపల్లి కాటయ్య మాదిగ నవిల త్రికేష్ మాదిగ ఇరుగు రాములు మాదిగ మోహన్ ములకలపల్లి గామయ్య మాదిగ బొల్లె శ్రీధర్ మాదిగ బచ్చలకూరి జాన్ మాదిగ మండల మహిళా నాయకురాలు భాషాపంగు రజిత మాదిగ తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ వ్యతిరేక నినాదాలతో

# దద్దరిల్లిన పెన్‌పహాడ్

**పెన్ పహాడ్ అక్టోబర్ 20 :( నవభూమి ) :** పెన్ పహాడ్ మండల కేంద్రంలో తెలంగాణ తల్లి విగ్రహం ఎదుట మండలంలోని మాజీ సర్పంచుల ఆధ్వర్యంలో సూర్యాపేట శాసనసభ్యులు గుంత కండ్ల జగదీష్ రెడ్డి సూచనల మేరకు నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచులు చెన్ను శ్రీనివాస్ రెడ్డి, బిట్టు నాగేశ్వరరావు, దారావత్ బిక్షం నాయక్, నాగేందర్ నాయక్, లక్ష్మణ్ రామినేని కృష్ణయ్య మాజీ సర్పంచులు మాట్లాడుతూ...ఎకరానికి రూ. 15 వేలు రైతు భరోసా ఇస్తామని కాంగ్రెస్ ఎన్నికల్లో హామీనిచ్చిందన్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాత అమలు చేయలేదని కాంగ్రెస్ తీరును ఎండగట్టారు.వానాకాలం పంట సీజన్ లో రైతులకు ఇవ్వాల్సిన రైతుబంధు ను ప్రభుత్వం ఎగ్గొట్టింద ని, అన్నారు వానాకాలం పంట సీజన్‌కు రైతు భరోసా ఇవ్వలేమని మంత్రి చెప్పడం అంటే మోసం చేయడమేనని మండిపడ్డారు. వెంటనే క్షమాపణ చెప్పి రైతులకు రైతు భరోసా ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. కాంగ్రెస్‌ను గెలిపిస్తే రైతు బంధు ఇవ్వరని మాజీ సీఎం కేసీఆర్ ముందే చెప్పారన్నారు. ఇప్పుడు సీఎం రేవంత్ రెడ్డి నిజం చేశారన్నారు. రైతు బంధును పూర్తిగా ఎగ్గొట్టి లక్షలాది మంది రైతుల నోట్లో మట్టి కొట్టిందన్నారు. ప్రభుత్వం రైతులకు అన్యాయం చేస్తామంటే ఊరుకునేది లేదన్నారు. రైతులకు బీఆర్ఎస్ అండగా ఉంటుందని, రుణమాఫీ చేసే వరకు, రైతు భరోసా ఇచ్చే వరకు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని వదిలేది లేదని బీఆర్ఎస్ శ్రేణులు హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఆడబిడ్డలకు లక్ష రూపాయల కళ్యాణ లక్ష్మితో పాటు



తులం బంగారం ఇస్తామన్న సర్కారు... నేటికి దానిని ఇవ్వలేక చతికిల పడిందని ఆరోపించారు. రేవంత్ రెడ్డి ఇచ్చిన ఏ ఒక్క గ్యారెంటీ కూడా కాంగ్రెస్ అమలు చేయలేక పోయిందని ఎద్దేవా చేశారు. అమలు చేయలేని హామీలతో అధికారంలోకి వచ్చిన 10 నెలలోనే ప్రభుత్వం చేతులెత్తేసింది అన్నారు.ఈ నిరసన కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల నాయకులు ఎస్ కే రఫీ, యగడి మురళి, మీసాల లచ్చయ్య, లింగయ్య, యాకోబు, నెమ్మాది వీరబాబు, బుల్లెద్దు వినోద్, పుట్టల శ్రావణ్ ,గూడపూరి రవి, నక్కపాక నరసయ్య, ఎంపీటీసీ సీతారాములు, దొంత గాని సైదులు వివిధ గ్రామాల టిఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షులు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు...

## జాతీయ అవార్డులను కైవసం చేసుకున్న

# పోచంపల్లి కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్

◆ **అవార్డులను స్వీకరిస్తున్న అర్బన్ బ్యాంక్ చైర్మన్ తడక రమేష్, సిఈఓ సీత శ్రీనివాస్**

**భూదాన్ పోచంపల్లి నవభూమి ప్రతినిధి అక్టోబర్ 20 :** లక్నోలో జరిగిన 2023-24 జాతీయ కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంకుల సమ్మేళనంలో పోచంపల్లి కోఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ రెండో జాతీయ అవార్డులను కైవసం చేస్తుందని అర్బన్ బ్యాంక్ చైర్మన్ తడక రమేష్ అన్నారు.పురపాలక కేంద్రంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ లక్నోలో జరిగిన జాతీయ కోపరేటివ్ అర్బన్ బ్యాంక్ సమ్మేళనంలో పోచంపల్లి అర్బన్ బ్యాంకు బెస్ట్ క్రెడిట్ ఇన్నేటివ్, బెస్ట్ ఎం పి ఏ మేనేజ్మెంట్ గాను రెండో జాతీయ అవార్డులను శనివారం నిర్వాహకులు బ్యాంకింగ్ పియర్స్ ముంబై సంబంధించిన ప్రతినిధులు ప్రధానం చేస్తారని ఆయన తెలిపారు. గడిచిన 15 సంవత్సరాలు పోచంపల్లి అర్బన్ బ్యాంక్ వివిధ విభాగాలలో వరసగా జాతీయ అవార్డులను గెలుపొందుతూ తెలంగాణలోని బెస్ట్ కోఆపరేటివ్ అర్బన్ బ్యాంకు గా పనిచేస్తుందని వారు తెలిపారు. ప్రతినిత్యం ఖాతాదారులకు నమ్మకమైన సేవలతో పాటు సాంకేతిక పరిరక్షణ అత్యధిక సేవలు అందిస్తూ సాంకేతిక పరిజ్ఞానంలో అర్బన్ బ్యాంక్ ముందుందనివారు తెలియజేశారు. రానున్న సంవత్సరంలో మరో నాలుగు శాఖలను ప్రారంభించిన కొరకు ఆర్బిఐ ఇప్పటికే అనుమతులు అందజేస్తారని వారు తెలిపారు. రానున్న కాలంలో ఖాతాదారులకు మరిన్ని నాణ్యమైన సేవలు అందిస్తూ బ్యాంకు అభివృద్ధిని ముందుకు తీసుకు వెళ్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు




సీఈవో సీత శ్రీనివాస్, వైస్ చైర్మన్ భారత రాజేంద్రప్రసాద్ ,డైరెక్టర్లు కర్నాటి వెంకట బాలసుబ్రమణ్యం ,ఏలే హరి శంకర్, సురపల్లి రమేష్, రాపోలు వేణు, గుండు కావ్య ,కర్నాటి భార్గవి, కొండమడుగు ఎల్ల స్వామి, బిట్ల భాస్కర్, మక్తల నరసింహ, సీనియర్ మేనేజర్ రాచకొండ మధుసూదన్, తదితరులు ఉన్నారు.

# భేషరతుగా రుణమాఫీ చేయాలి

**కట్టంగూర్-నవభూమి :** కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు రైతులందరికీ భేసరతుగా రుణమాఫీ చేయాలని మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య డిమాండ్ చేశారు. షరుతుల్లేని రుణమాఫీ కోసం శనివారం కట్టంగూర్‌లో నిర్వహించిన రైతు ధర్నాలో ఆయన పాల్గొని మాట్లాడారు. సీఎం రేవంత్‌రెడ్డికి సిగ్గూశరం ఉంటే ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండి ఆరు గ్యారెంటీలను అమలు చేయాలన్నారు.రుణమాఫీపై ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రితోపాటు మంత్రులు పొంతన లేని ప్రకటనలు చేస్తూ రైతులను గందరగోళానికి గురి చేస్తున్నారన్నారు. అడ్డగోలు షరతుల కారణంగా వేలాది మంది రైతులకు రుణమాఫీ కాలేదన్నారు. సాగునీటి విడుదల, రూ.500 బోనస్, రైతు భరోసా, రుణమాఫీ, కొత్త రుణాలు ఇవ్వడంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు మొండి చెయ్యి చూపిందని మండిపడ్డారు.కేసీఆర్ సీఎంగా ఉన్నప్పుడు రైతుల అవసరాలు తెలుసుకుని వారు అడగకుండానే రుణమాఫీ, రైతుబంధు, రైతుబీమా ఇచ్చి దేశానికే అన్నపెట్టే అన్నపూర్ణ తెలంగాణగా తీర్చిదిద్దారన్నారు. పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేసి లక్షల ఎకరాలకు సాగు నీరందించారని తెలిపారు. హైడ్రా పేరుతో హైదరాబాద్‌లో పేదోళ్ల ఇండ్లను కూడగొట్టిన రేవంత్‌రెడ్డికి వారి ఉసురు తాకుతుందన్నారు. బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలపై తప్పుడు కేసులు పెట్టి వేధిస్తున్నారని, అయినా భయపడే ప్రసక్తే లేదని, బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని స్పష్టం చేశారు. రైతులకు రుణమాఫీ, రైతు భరోసా, రైతుబీమా, రూ.500 బోనస్ ఇచ్చేంత వరకు బీఆర్ఎస్ పార్టీ రైతుల పక్షాన పోరాడుతుందని హెచ్చరించారు. అనంతరం తాసీల్దార్ గుగులోతు ప్రసాద్‌కు వినతిపత్రం అందజేశారు.

# జన్మదినాన నాలుగేళ్ల కుర్రాడు పేదలకు అన్నదానం..

## ప్రభుత్వ పాఠశాలకు బీరువా ప్రదానం





**మిర్యాలగూడ నవభూమి, అక్టోబర్ 20 :**పుట్టినరోజు సందర్భంగా అన్నదానం, ప్రభుత్వ పాఠశాలకు బీరువా అందజేసి నాలుగేళ్ల కుర్రాడు పలువురికి ఆదర్శంగా నిలిచాడు.లయన్స్ క్లబ్ ఆఫ్ మిర్యాలగూడ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో నిర్వహిస్తున్న మీల్స్ ఆన్ వీల్స్ 713 వ రోజు కార్యక్రమంలో భాగంగా ఆదివారం మిర్యాలగూడ పట్టణవాసి భవిరిశెట్టి మధు, స్వప్న దంపతుల భవిరిశెట్టి శ్రీనివాస్ పుట్టినరోజు సందర్భంగా పేదలకు అల్పాహార వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. మీల్స్ ఆన్ వీల్స్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ లయన్ మాసెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ నాలుగేళ్ల వయసు ప్రాయంలోనే పేదలకు సాయం చేయాలన్న ఆలోచనతో తను దాచుకున్న డబ్బులలో కొంత భాగాన్ని వెచ్చించి అల్పాహార వితరణ కార్యక్రమానికి వెచ్చించిన చిరంజీవి శ్రీనివాస్ గుప్తకు లయన్స్ క్లబ్ తరఫున ఆశీర్వాదాలు అందిస్తున్నట్లు తెలిపారు. అల్పాహార వితరణయే కాకుండా వెంకటాద్రిపాలెం ప్రభుత్వ పాఠశాలకు తన వంతు సాయంగా బీరువాను కూడా అందించినట్లు తెలిపారు. చిరంజీవి శ్రీనివాస్ గుప్తాకు చక్కటి విద్యాబుద్ధులు ఆయురారోగ్యాలు అందించాలని భగవంతుడిని కోరుకుంటున్నట్లు మాశెట్టి శ్రీనివాస్ అన్నారు.అదేవిధంగా మీల్స్ ఆన్ వీల్స్ కార్యక్రమంలో భాగంగా మరో చిన్నారి శివరాంరెడ్డి జన్మదిన సందర్భంగా పేదలకు అల్పాహార వితరణ కార్యక్రమంలో తన వంతు సహాయాన్ని అందజేశారు.చిన్నారులచే కేకును కట్ చేసి వారికి లయన్స్ క్లబ్ సభ్యుల తరఫున శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో చిలక స్వప్న-జానారెడ్డి, సూదిని వెంకటరెడ్డి- లక్ష్మమ్మ, లయన్ లీడర్స్ కోలా సైదులు, సింగు రాంబాబు, రామ్ రెడ్డి, గట్టు వెంకటేశ్వర్లు, పరమేష్, తారా సింగ్ పాల్గొన్నారు.

# కలంచర్ల లక్ష్మమ్మ కుటుంబాన్ని పరామర్శించిన టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి తూముల భుజంగరావు

**పెన్‌పహాడ్, అక్టోబర్ 20 ( నవభూమి ) :** మండల పరిధిలోని నాగులపాటి అన్నారం గ్రామంలో ఇటీవల మరణించిన కాంగ్రెస్ నాయకురాలు కలంచర్ల లక్ష్మమ్మ చిత్రపటానికి నివాళులర్పించిన మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్,టి పి సి సి రాష్ట్ర కార్యదర్శి తూముల భుజంగరావు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి వారి కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటుందని వారు తెలిపారు.వీరి వెంట కాంగ్రెస్ నాయకులు ముత్తినేని శ్రీనివాస్ మట్టయ్య. బొమ్మకంటి కృష్ణయ్య నాగయ్య.నకరికంటి వెంకన్న బాదే శ్రీనివాస్. దేవులపల్లి అంజయ్య ఎగ్గడి మధు వర్మ .రంగయ్య. మృతురాలి కుమారులు కలం చర్ల.చౌడయ్య లింగయ్య పాపయ్య నాగ చారి. లింగయ్య పాల్గొన్నారు



## రైతుబంధు డబ్బులను

# రైతులకు వెంటనే పంపిణీ చేయాలి

◆ ధర్నా నిర్వహిస్తున్న బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు



**భూదాన్ పోచంపల్లి నవభూమి ప్రతినిధి అక్టోబర్ 20 :** వర్షాకాలం రైతు బంధు డబ్బులను వెంటనే రైతుల ఖాతాల్లోకి జమ చేయాలని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పార్టీ సుధాకర్ రెడ్డి డిమాండ్ చేశారు.పురపాలక కేంద్రంలో ఆదివారం మండల టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో స్థానిక నేతాజీ చౌరస్తా వద్ద రైతుబంధు డబ్బులను అందజేయాలని రాస్తారోకో, ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులతో కలిసి నేతాజీ చౌరస్తా వద్ద రాస్తారోకో నిర్వహించడం తోపాటు ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రభుత్వానికి వ్యతిరేక విధానాలు ఆందోళన కొనసాగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కల్లి బొల్లి మాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను నిలువున మోసం చేసిందని ఆరోపించారు. 32 వేల కోట్ల రుణమాఫీ చేస్తానని చెప్పిన ప్రభుత్వం కేవలం 18 వేల కోట్లు మాత్రమే చేసి కొత్త మోసానికి కాంగ్రెస్ ప్రభుత్వం తెరతీసిందని విమర్శించారు. వర్షాకాలం పంట వేసే సమయం దాటిపోయిన ఇప్పటివరకు రైతుల ఖాతాల్లో రైతుబంధు డబ్బులు చెల్లించకపోవడం దారుణమని ఆయన అన్నారు. మూసి ప్రక్షాళన చేస్తానని చెప్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం నిలకడలేని మాటలతో 70 వేల కోట్ల ప్రాజెక్టుని 150000 కోట్ల ప్రాజెక్టుగా మార్చి కమిషన్ల కోసం మాటలు చెబుతుందని ఆయన యదవ చేశారు. ధాన్యం కల్లోల్లోకి వచ్చి 20 రోజులు దాటుతున్న ఇంకా కొనుగోలు చేపట్టకుండా కాలయాపన చేస్తున్నారని ఒకవైపు వర్షాలతో ధాన్యం తెచ్చిన రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఇంతవరకు కొనుగోళ్ల విషయంలో ఊసులేదని ఆయన ఆరోపించారు వెంటనే ధాన్యం కొనుగోలుచేపట్టి రైతు బంధు పథకానికి సంబంధించిన డబ్బులు ఖాతాల్లో జమ చేయాలని లేని పక్షంలో మరిన్ని ఉద్యమాలు చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వీరితోపాటు పిఎసిఎస్ చైర్మన్ కందడి భూపాల్ రెడ్డి , పట్టణ వైస్ చైర్మన్ బాత్ క లింగస్వామి,మాజీ వైస్ ఎంపీపీ పాక వెంకటేష్ యాదవ్, కౌన్సిలర్లు సామల మల్లారెడ్డి, దేవరాయకుమార్, నాయకులు చిట్టిపోలు శ్రీనివాస్, రావుల శేఖర్ రెడ్డి, ముత్యాల మైపాల్ రెడ్డి, నోముల మాధవరెడ్డి, బత్తులశ్రీశైలం గౌడ్, కందడి సుధాకర్ రెడ్డి, పగిళ్ల సుధాకర్ రెడ్డి, బిక్షపతి, మద్ది చంద్రారెడ్డి, ఏనుగు శ్రీనివాస్ రెడ్డి, మునుకుంట్ల బాలచంద్రం, కుంటోళ్ల మహేష్ గౌడ్,మండల మహిళా అధ్యక్షురాలు గూడూరు భవాని శేఖర్ రెడ్డి, పట్టణ మహిళా అధ్యక్షురాలు గుండు రాజేశ్వరి, పట్టణ నాయకురాలు కర్నాటి అంజమ్మ, యువజన నాయకులు చింతకింది కిరణ్, వాకిట బాల్రెడ్డి, కలుకూరి శ్రీకాంత్, ప్రభాకర్, అజ్జు, తదితరులు ఉన్నారు.

## మంత్రి తుమ్మల వ్యాఖ్యలకు మిర్యాలగూడలో

# బిఆర్ఎస్ గులాబీ శ్రేణులు ర్యాలీ

◆ మానవహారం..నిరసన, ధర్నా

◆ సిఎం రేవంత్ దిష్టిబొమ్మ దగ్ధం





**మిర్యాలగూడ నవభూమి, అక్టోబర్ 20 :**రైతు భరోసా డబ్బులు రైతులకు ఇచ్చేంతవరకు బిఆర్ఎస్ ఆధ్వర్యంలో ఉద్యమిస్తామని మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే నియోజకవర్గ బిఆర్ఎస్ ఇంచార్జ్ నల్లమోతు భాస్కర్ రావు అన్నారు. ఈ ఖరీఫ్ సీజన్లో రైతు భరోసా లేనట్లే అని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చేసిన వ్యాఖ్యలకు నిరసనగా బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే భాస్కర్ రావు ఆధ్వర్యంలో ఆదివారం మిర్యాలగూడ పట్టణంలోని రెడ్డి కాలనీ బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం నుండి నాయకులు, గులాబి శ్రేణులు, అభిమానులు, రైతులు ప్ల కార్డులు చేత బూని సాగర్ రోడ్డు, శకుంతల టాకీసు, ఆర్టీసీ బస్టాండ్ మీదుగా రాజీవ్ చౌక్ నిరసన ర్యాలీ నిర్వహించి మానవహారం, ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే భాస్కర్ రావు మాట్లాడుతూ మాయమాటలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను విస్మరించిందన్నారు. రైతు వ్యతిరేక విధానాలను కాంగ్రెస్ ప్రభుత్వం అవలంబిస్తుందన్నారు. రైతులను అన్ని విధాలుగా ఆదుకుంటామని చెప్పి, కాంగ్రెస్ ప్రభుత్వం రైతన్నలను ఏడిపిస్తుందన్నారు. రైతు భరోసా ఎకరానికి రూ.15,000 తక్షణమే చెల్లించాలని భాస్కర్ రావు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రైతుల పక్షాన నిలబడి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం నిర్వహిస్తామని హెచ్చరించారు. అనంతరం రౌండ్ వద్ద సిఎం రేవంత్ దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. ఒన్ టౌన్ ఇన్స్పెక్టర్ కోట కరుణాకర్, ఎస్ఐ సుధీర్ కుమార్ దిష్టిబొమ్మ దగ్ధాన్ని అడ్డుకున్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహారెడ్డి, రైతుబంధు సమితి నల్గొండ జిల్లా మాజీ అధ్యక్షుడు చింతరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, డీసీఎంఎస్ జిల్లా వైస్ చైర్మన్ దుర్గంపూడి నారాయణరెడ్డి, జడ్పీ మాజీ కోఆప్షన్ సభ్యులు మోహిసిన్ అలీ, సీనియర్ నాయకులు నాగార్జునచారి, బాబయ్య, కరుణాకర్ రెడ్డి, హాతిరాంనాయక్, రవీందర్ నాయక్ వినోద్ నాయక్, టిఆర్ఎస్వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షోయబ్, యువజన విభాగం పట్టణ ప్రధాన కార్యదర్శి సాదినేని శ్రీనివాసరావు, పట్టణ కార్యదర్శి గయాస్, మాజీ వైస్ ఎంపీపీ సైదులు, ఫయాజ్, గులాబీ శ్రేణులు, అభిమానులు, రైతులు పాల్గొన్నారు.

